ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 18-1-2026 పేజీలు : 9

# మేడారం.. భక్తజన గూడారం

- భారీగా తరలివచ్చిన భక్తజనం
- గురు, శుక్రవారాల్లో లక్షలాది మంది రాక
- జోరుగా ముందస్తు మొక్కులు



తాడ్వాయి(ములుగు): ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం(వీవఝుతీఘుఎ)లో శుక్రవారం భక్తజన ప్రవాహం కొనసాగింది. సంక్రాంతి సెలువుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చి తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. జాతర పరిసరాలన్నీ భక్తజనంతో కిటకిటలాడాయి. లక్షలాది మంది భక్తులు తల్లుల పుణ్యక్షేత్రానికి చేరుకొని సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. కల్యాణ కట్టల వద్ద తలనీలాలు సమర్పించుకున్నారు. బంగారం(బెల్లం) నెత్తిన మోసుకొని తల్లుల గద్దెలకు చేరుకున్నారు.

# మేడారంపై పోలీసుల డేగ కన్ను

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క
- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా
- భద్రత విషయంలో ఎలాంటి రాజీ వద్దు

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి,అక్కడి నుండి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. జాతరప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగి హస్తున్నట్లు అధికారులు మంత్రి సీతక్కకువివరించారు.

మిగతా 6లో...



# మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం



ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి:
మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ . డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్కమేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇర్ప సుకన్య సునీల్ దొర సభ్యులతో..

మిగతా 8లో...

# రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్ ఖరారు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ఖరారు ప్రక్రియని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని జనగామ మున్సిపాలిటీ లోని 30 వార్డులు, స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ లోని 18 వార్డుల రిజర్వేషన్ ఖరారులో భాగం గామున్సిపాలిటీ లకు సంబంధించి వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్.సి, ఎస్.టి లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, ఆర్డీవో లు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# మేడారం వనదేవతలైన సమ్మక్క-సారలమ్మకు, నిజమైన భక్తురాలు మంత్రి సీతక్క

**మంత్రి సీతక్క పేరు మేడారం చరిత్రలో నిలిచిపోతుంది**

**అడుగు అడుగునా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉలిక్కిపడే విధంగా మేడారం జాతర**

**నేడు జరగబోయే మేడారం జాతర పునర్నిర్మాణ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి**

**మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు**



ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి : చరిత్రలో మేడారానికి 251 కోట్ల నిధులు మంజూరు చేసి మేడారం జాతర రూపురేఖలు మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీతక్క .మేడారం సమ్మక్క సారక్కలకు పగిడిద్దరాజుకు,జంపన్నకు నాగులమ్మకు గోవిందరాజులకు, అందరి దేవతమూర్తులకు గద్దెలను నిర్మించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించిన మంత్రి సీతక్క పేరు చరిత్రలో నిలిచిపోతుంది. అని ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు అన్నారు ఆయన మాట్లాడుతూ రేపు సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి ఘనమైన స్వాగతం -- సుస్వాగతం ములుగు నియోజకవర్గ ప్రజల ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలియజేస్తున్నాం.సమ్మక్క సారక్కల వనదేవతల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి ఎల్లవేళలా ఉంటాయి.కోట్లాది భక్తులకు కనులవిందు చేయనున్న మేడారం జాతర.మేడారం జాతర మొక్కులు తీర్చడానికి మరియు అభివృద్ధి పనులను చూడడానికి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను చూడడానికి కోట్లాది మంది భక్తులు తరలిరావడం విశేషం.మేడారం జాతర అభివృద్ధి మంత్రి సీతక్క కే సాధ్యంమేడారం జాతర అభివృద్ధికి రాత్రి పగలు కష్టపడుతున్న మంత్రి సీతక్క కి కలెక్టర్ కి ఎస్పీకి వివిధ శాఖల అధికారులకు వనదేవతల ఆశీస్సులు ఉంటాయి మీ కోరికలు నెరవేరుతాయి అన్నారు.

# గృహజ్యోతి పత్రాలు అందజేసిన విద్యుత్ శాఖ అధికారులు

**-ఇంటింటికీ వెళ్లి అందజేస్తున్న విద్యుత్ అధికారులు సిబ్బంది**



సంగెం,జనవరి17(ప్రజాజ్యోతి): మండలంలోని కుంటపల్లి గ్రామంలోని పలు వార్డులలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు శనివారం రోజున పర్యటించారు.రాష్ట్ర ప్రభుత్వం గృహ అవసరాలకు గృహ జ్యోతి ద్వారా సద్వినియోగం చేసుకోవాలని డీఈ టెక్నికల్ రాంబాబు వరంగల్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ ధానయ్య ఏడిఈ రవికుమార్ సంగెం సెక్షన్ సబ్ ఇంజనీర్ రాజేష్ తెలిపారు.అనంతరం సిబ్బందితో కలిసి విద్యుత్ వినియోగదారులకు గృహ జ్యోతి గ్రీటింగ్ కార్డు అందజేశారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ..200 యూనిట్లు ఉచిత గృహజ్యోతి పథకం కాపీలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.గృహ జ్యోతి పథకం పై ఇంటింటికి వెళ్లి సంక్రాంతి గ్రీటింగ్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుందని తెలిపారు.లబ్ధిదారులు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు,ఆరోగ్యం,కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవచ్చని వారన్నారు.అర్హత ఉన్నవారు లబ్ధి పొందకపోతే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మార్పులు ఉన్న నూతనంగా దరఖాస్తు ఉన్న స్థానిక విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైన్ మెన్ రాజ్ కుమార్,కుంటపల్లి డిస్ట్రిబ్యూషన్ అన్మాన్ వర్కర్ సుధన్, విద్యుత్ సిబ్బంది,తదితరులు ఉన్నారు

# నర్సంపేట మున్సిపల్ 'చైర్మన్' పీఠం అతివకే

**ఖరారైన 30 వార్డుల రిజర్వేషన్లు**

**ఎన్నికల వేళ మొదలైన రాజకీయ సందడి**

నర్సంపేట, జనవరి 17( ప్రజా జ్యోతి ): నర్సంపేట మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగింది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ సమక్షంలో మున్సిపాలిటీలోని 30 వార్డులకు రిజర్వేషన్లను అధికారులు శనివారం ఖరారు చేశారు. ఈసారి మున్సిపల్ చైర్మన్ పీఠం మహిళకు కేటాయించడంతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది.




**వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు:**వార్డు నంబర్ కేటాయించిన రిజర్వేషన్ వార్డు నంబర్ కేటాయించిన రిజర్వేషన్ 1, 2 జనరల్ (మహిళ) 16 ఎస్సీ (జనరల్) 3 బీసీ (జనరల్) 17 జనరల్ 4 జనరల్ 18 జనరల్ (మహిళ) 5 ఎస్టీ (మహిళ) 19 బీసీ (జనరల్)6, 7 జనరల్ 20 బీసీ (మహిళ) 8 బీసీ (మహిళ) 21 జనరల్ 9 జనరల్ (మహిళ) 22 ఎస్టీ (జనరల్) 10 జనరల్ 23 ఎస్టీ (మహిళ) 11 జనరల్ (మహిళ) 24 బీసీ (జనరల్) 12 ఎస్సీ (మహిళ) 25 బీసీ (మహిళ) 13 ఎస్సీ (జనరల్) 26 బీసీ (జనరల్) 14 జనరల్ (మహిళ) 27, 28 బీసీ (మహిళ) 15 జనరల్ 29 బీసీ (జనరల్) 30 ఎస్టీ (జనరల్)రిజర్వేషన్లు ఖరారు కావడంతో నర్సంపేట పట్టణంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. తమ వార్డు రిజర్వేషన్ అనుకూలంగా వచ్చిన వారు సంతోషం వ్యక్తం చేస్తుండగా, నిరాశ చెందిన వారు పక్క వార్డులపై కన్నేస్తున్నారు.కౌన్సిలర్ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థులు తమ తమ పార్టీల అధిష్టానం వద్దకు క్యూ కడుతున్నారు. తమ సేవా కార్యక్రమాలు, గెలుపు గుర్రాలమని నిరూపించుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికల ఖర్చుకు అవసరమైన వనరులను సమకూర్చుకుంటూనే, ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో ఆశావహులు బిజీబిజీగా గడుపుతున్నారు.మున్సిపల్ పీఠం దక్కించుకోవడమే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. రిజర్వేషన్ల ప్రకటనతో నర్సంపేటలో అప్పుడే ఎన్నికల వేడి కనిపిస్తోంది.

# రోడ్డు భద్రత నియమాల పై విద్యార్థులకు అవగాహన

### ఎస్సై ముత్యం రాజేందర్

రాయపర్తి జనవరి 17 ప్రజా జ్యోతి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాయపర్తి ఎస్ఐ ఎం రాజేందర్ విద్యార్థులకు రోడ్డు భద్రత విషయంలోపాటించాల్సినటువంటి నియమాలు, హెల్మెట్ ఉపయోగించి ద్వి చక్ర వాహనం నడపడం, కార్ సీట్ బెల్ట్ పెట్టుకోవడం, ద్విచక్ర వాహనంపై ఇద్దరు మాత్రమే ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడప వద్దు మొదలగు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ఇవి పాటించకుండా ప్రమాదాల పాలై మరణించిన సంఘటనలు తెలియపరుస్తూ ప్రతి విద్యార్థి తమ యొక్క తల్లిదండ్రులకు ఈ అవగాహన కలిగించి ప్రమాదాల పాలు కాకుండా తల్లిదండ్రులకు తెలుపమని జాగ్రత్తలు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మలతఅధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంరెడ్డి,ఆచార్య,సత్యనారాయణ, రఘు, శ్యాంసుందర్ శ్రీదేవి స్వామి, భోజ్యా నాయక్, శివకృష్ణ, అనితారాణి, రాజు,రమ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఓడినా వీడని సేవా గుణం ప్రభుత్వ పాఠశాల ముందు మోరీలు వేయించిన స్వతంత్ర అభ్యర్థి



**చెన్నారావుపేట జనవరి 17 ( ప్రజా జ్యోతి)ః** చెన్నారావుపేట ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన స్వతంత్ర అభ్యర్థి బొమ్మర స్వప్న – నరేందర్.స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో, ప్రభుత్వ పాఠశాల ముందు మురుగు నీరు నిలవకుండా, విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మోరీలు (డ్రైనేజీ కాలువలు) వేయిస్తానని నరేందర్ హామీ ఇచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించకపోయినప్పటికీ, ఆ హామీని మర్చిపోకుండా సొంత ఖర్చులతో పాఠశాల ముందు మోరీలు వేయించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు.ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల అభివృద్ధికి సహకరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నరేందర్ మాటల్లో రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం, కానీ సమాజ సేవ చేయడం ముఖ్యం. గ్రామాభివృద్ధిలో ఎల్లవేళలా ముందుంటాను" అని ఆయన పేర్కొన్నారు.పాఠశాల హెచ్ఎం జయ గారు మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం నరేందర్ చేసిన సేవను అభినందించారు. యువత గ్రామాభివృద్ధి కోసం ఇలాగే ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమీయ, పరికి మధుకర్, ఉపాధ్యాయులు, మరియు గ్రామ పెద్దలు చిరుపాక మొగిలి, బొమ్మర కొమ్మాలు, రెడ్డబోయిన కుమార్ స్వామి, నవీన్ల రవికుమార్, సుమన్, సురేష్, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ రేస్ లో లక్ష్మీ రామానంద్, పెండెం



**నర్సంపేట జనవరి 17 (ప్రజా జ్యోతి )ః** నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా బీసీ మహిళకు అవకాశం కల్పించగా బీసీ మహిళగా పెండెశీ లక్ష్మీ రామానంద్ రేసులో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుగా పార్టీకి ఎనలేని సేవ చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు గతంలో 19వ వార్డు కౌన్సిలర్ గా పదవి చేపట్టారు, పార్టీ అధికారంలో లేనప్పుడే వార్డు ప్రజలకు సి సి రోడ్లు డ్రైనేజ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గతంలో చేశారు. 19వ వార్డు, కాస్త ఇప్పుడు 25వ వార్డు కావడంతో, అధికారంలో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న పెండెం లక్ష్మీరామానంద్

# యువతకు బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ ప్రాధాన్యత ఇస్తాం

**మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ని కలిసిన కోనాపురం యువత**



**చెన్నారావుపేట జనవరి 17 (ప్రజా జ్యోతి)ః** నూతనంగా ఎన్నిక కాబడిన యూత్ కమిటీని అభినందించిన మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీతోనే యువతకు రాజకీయ, ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు మార్పు పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైంది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న . మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మండలం అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి. మండల సీనియర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి. ములుక సాంబయ్య కవి. మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజ్ మనోజ్.అధ్యక్షులు ఇందూరి నర్సిరెడ్డి ,మాజీ ఎంపీటీసీ గుండాల మహేందర్ . కోనాపురం గ్రామ యూత్ అధ్యక్షుడు నూనె చిరంజీవి అనుముల జానయ్య, బోనాల భద్రయ్య,గంధం నాగరాజు, చిలువేరు నగేష్,అనుమాండ్ల మల్లేశం,పరికి అనిల్, కోనాపురం గ్రామ యూత్ నాయకులు. గ్రామ నాయకులు. మండల నాయకులు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు




**వర్ధన్నపేట జనవరి 17, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ సాధారణ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను వార్డుల వారి రిజర్వేషన్ వివరాలు ప్రకటించారు.

**1వ వార్డు ఎస్సీ అబశ్రీశ్రీజనరల్,2వ,వార్డు ఎస్టి మహిళ,3వవార్డు అన్-రిజర్వ్ జనరల్,4వవార్డు అన్-రిజర్వ్ (మహిళ),5వవార్డు అన్-రిజర్వ్ ( మహిళ),6వవార్డు అన్-రిజర్వ్ (జనరల్),7వవార్డు ఎస్టి జనరల్,8వ వార్డు ఎస్టి జనరల్,9వవార్డు అన్-రిజర్వ్ అన్ రిజర్వ్డ్ (మహిళ),10వవార్డు అన్-రిజర్వ్ (మహిళ),11వవార్డు బిసి జనరల్,12వవార్డు ఎస్సీ మహిళ.**

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 17, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పంజా ఎల్లయ్య, బంగారు సదానందం, భూమా వెంకన్నల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యం ఇచ్చారు.అంతేకాక, అనంతం టౌన్‌కు చెందిన దుబాసి లక్ష్మీబాయి అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఎమ్మెల్యే నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయంపై స్పందించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు

**దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే న్యాయం**

**పాత మున్సిపాలిటీ భవనాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు**

**వర్ధన్నపేట జనవరి 17, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణంలోని పాత మున్సిపాలిటీ భవనాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబతో కలిసి ఎమ్మెల్యే, కే.ఆర్. నాగరాజు పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన మున్సిఫ్ కోర్టును తాత్కాలికంగా ఈ భవనంలో ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, సకాలంలో అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో మున్సిఫ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న చిన్న న్యాయ సమస్యల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే న్యాయం పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు.న్యాయ వ్యవస్థ ప్రజలకు మరింత దగ్గర కావడం ప్రజాస్వామ్యానికి బలమని, మున్సిఫ్ కోర్టు ఏర్పాటు వర్ధన్నపేట ప్రాంత అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రక్రియకు సహకరించిన జిల్లా న్యాయ విభాగ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుధీర్, పోలీస్ ఎసిబి నర్సయ్య, ఎస్సై సాయిబాబా తో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీల రిజర్వేషన్ల వివరాలు



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా శనివారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన రిజర్వేషన్ల ప్రక్రియ వివరాలు. జనగామ మున్సిపాలిటీలోని 30 వార్డులలో 1వ వార్డు ఎస్టీ జనరల్, 2వ వార్డ్ ఎస్సీ జనరల్, 3వ వార్డు బీసీ ఉమెన్, 4వ వార్డు బీసీ ఉమెన్, 5 వ వార్డు ఎస్సీ జనరల్, 6వ వార్డు బీసీ జనరల్, 7వ వార్డు బిసి ఉమెన్, 8వ వార్డ్ ఎస్సీ ఉమెన్, 9వ వార్డు జనరల్ ఉమెన్, 10వ వార్డు ఎస్సీ ఉమెన్, 11వ వార్డు జనరల్ ఉమెన్, 12వ వార్డు జనరల్ ఉమెన్, 13వ వార్డు జనరల్, 14వ వార్డు జనరల్, 15వ వార్డు జనరల్, 16 వార్డు జనరల్ ఉమెన్, 17వ వార్డు ఎస్సీ జనరల్, 18 వ వార్డు బీసీ జనరల్, 19వ వార్డు జనరల్ ఉమెన్, 20వ వార్డు బీసీ ఉమెన్, 21వ వార్డు జనరల్ ఉమెన్, 22వ వార్డు జనరల్ ఉమెన్, 23వ వార్డు జనరల్, 24 వ వార్డు జనరల్ ఉమెన్, 25వ వార్డు బీసీ జనరల్, 26 వార్డు బీసీ జనరల్, 27వ వార్డు జనరల్, 28వ వార్డు జనరల్ ఉమెన్, 29వ వార్డు బీసీ జనరల్, 30వ వార్డు జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీలోని 18 వార్డుల రిజర్వేషన్ల వివరాలు 1వ వార్డు ఎస్సీ జనరల్, 2వ వార్డు ఎస్సీ జనరల్, 3వ వార్డు ఎస్సీ ఉమెన్, 4వ వార్డ్ బీసీ జనరల్, 5వ వార్డ్ జనరల్ ఉమెన్, 6వ వార్డు జనరల్, 7వ వార్డు బీసీ ఉమెన్, 8వ వార్డ్ జనరల్, 9వ వార్డ్ జనరల్, 10వ వార్డ్ ఎస్సీ ఉమెన్, 11వ వార్డ్ జనరల్ ఉమెన్, 12వ వార్డ్ జనరల్ ఉమెన్, 13వ వార్డ్ ఎస్సీ జనరల్, 14వ వార్డ్ జనరల్ ఉమెన్, 15వ వార్డ్ జనరల్ ఉమెన్,16వ వార్డ్ ఎస్టీ జనరల్, 17వ వార్డ్ జనరల్ ఉమెన్, 18వ వార్డ్ బీసీ జనరల్ గా రిజర్వేషన్లు కరారు చేయబడ్డాయి.

# సూరిపల్లిలో పూర్వ విద్యార్థుల సందడి గురువులకు ఘన సన్మానం



**చెన్నారావుపేట జనవరి 17 ( ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో 2012-13 విద్యాసంవత్సరానికి చెందిన జడ్పీహెచ్ఎస్ పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కనుమ పండుగ సందర్భంగా అత్యంత వేడుకగా జరిగింది. ఒకే చోట చేరిన నాటి మిత్రులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమానికి అప్పటి హెడ్మాస్టర్ సరోజినీ నాయుడు గారితో పాటు ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్, నసీరుద్దీన్, అనిత, ఉమాదేవి, సునీల్, మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.మధుర జ్ఞాపకాలు వేదికపై గురువులు మాట్లాడుతూ.. నాటి విద్యార్థుల క్రమశిక్షణ, పాఠశాల రోజుల్లోని మధుర ఘట్టాలను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు కూడా తాము నేడు ఉన్నత స్థితిలో ఉండటానికి ఉపాధ్యాయుల కృషే కారణమని కొనియాడారు. చదువుకున్న రోజుల్లోని అల్లరి, స్నేహాలను గుర్తుచేసుకుంటూ అందరూ భావోద్వేగానికి లోనయ్యారు.పాల్గొన్న విద్యార్థులుఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు రాజశేఖర్, శ్యామ్, సునీల్, ఉదయ్, మయూరి, ప్రతిభతో పాటు బ్యాచ్‌లోని ఇతర మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు ఒక దశాబ్దం తర్వాత అందరూ ఒకే వేదికపై కలుసుకోవడం గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.

# తండాలను గ్రామ పంచాయతీలు చేసి అబివృద్ధి చేసింది కేసీఆర్



**చెన్నారావుపేట జనవరి 17 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలంలోని అన్ని తండాలకు బిటి రోడ్లను నేను మంజూరు చేస్తే ఇప్పుడున్న ఎమ్మెల్యే వాటిని రద్దు చేశాడు కాంగ్రెస్ ప్రభుత్వం తండాలలో చేసిన అభివృద్ధి శూన్యం మార్పు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను మోసం చేసింది చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామపంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేసిన జండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ బాపూనగర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి కావలసిన బీటీ రోడ్లను నేను మంజూరుచేస్తే ప్రస్తుత ఎమ్మెల్యే తన సొంత కాంట్రాక్టు ఏజెన్సీ కోసం రోడ్లను రద్దుచేసినాడులి నిధులను పోగేసుకుని పెద్ద రోడ్లుగా మార్చుకున్నాడు చెన్నారావుపేట మండలంలోని ప్రతి తండా, గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేగా నేను కృషి చేశాను తండాలలో ఐక్యంగా ఉన్న గిరిజనులను రాజకీయాల పేరుతో విడగొట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నాడీ కాంగ్రెస్ పార్టీ ఉద్యోగాల పేరుతో గిరిజనులను యువకులను మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ ఒక్క ఉద్యోగాన్ని కూడా గిరిజనులకు ప్రత్యేకంగా ఇవ్వలేకపోయింది రెండు సంవత్సరాలలో మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం వస్తుంది తండాలను నేనే అభివృద్ధి చేస్తాను.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య సొసైటీ చైర్మన్ మురహరి రవి.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి.మండల ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీనివాస్. మండల యూత్ ప్రెసిడెంట్ మంచోజు మనోజ్. మండల సీనియర్ నాయకులు జున్నుతుల మహేందర్ రెడ్డి. ములుక సాంబయ్య కవి. మాజీ సర్పంచ్ మంగమ్మ మేఘ్య నాయక్ .గ్రామ పార్టీ అధ్యక్షులు వీరన్న. మండల ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు .మాజీ సర్పంచ్లు. బాపునగర్ గ్రామ ప్రజలు మహిళలు. గ్రామ పార్టీ అధ్యక్షులు. వార్డు మెంబర్లు. కార్యకర్తలు ముఖ్య పార్టీ నాయకులు. గిరిజన నాయకులు. యూత్ నాయకులు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమస్యలపై సత్వర స్పందన

## సర్పంచ్ మేడబోయిన రజిత-కుమార్ చొరవతో

### గ్రామ ప్రముఖుడి సహకారంతో మహిళా సంఘానికి కుర్చీల వితరణ



**చెన్నారావుపేట జనవరి 17 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో మహిళల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని నూతనంగా ఎన్నికైన లింగగిరి సర్పంచ్ మేడబోయిన రజిత-కుమార్ స్పష్టం చేశారు. ఇటీవల గ్రామ మహిళా సంఘం సభ్యులు సర్పంచ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు తమ ఎదుర్కొంటున్న ఒక ముఖ్యమైన సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. మహిళా సంఘం సమావేశాలు జరిగినప్పుడు కూర్చోవడానికి సరైన వసతి లేక ఇబ్బంది పడుతున్నామని వివరించారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్ రజిత-కుమార్, గ్రామానికి చెందిన ప్రముఖ దాతను సంప్రదించారు.దాతృత్వం.. పది రోజుల్లోనే పరిష్కారం సర్పంచ్ విన్నపానికి సానుకూలంగా స్పందించిన దాత, సుమారు 15 వేల రూపాయల విలువైన 25 కుర్చీలను కేవలం పది రోజుల్లోనే సమకూర్చారు. గ్రామ సమస్యలను తన సొంత సమస్యగా భావించి ముందుకు వచ్చిన దాతకు సర్పంచ్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల ఏపీఎం తిలక్, సీసీలు కట్టయ్య, మాదారపు మాణిక్యం, గ్రామ సిరివెన్నెల సంఘం అధ్యక్షురాలు పులి కవిత, చెన్నకేశవ సంఘం అధ్యక్షురాలు దొడ్డ రాణి, ఉప సర్పంచ్ ప్రియాంక నరేష్, మండల కార్యదర్శి మాదారపు శ్రీనివాస్, వార్డ్ మెంబర్లు పులి కవిత రమేష్, మాధారపు నరసింహులు, కర్నాల అఖిల్, రాజన్న, మోహన్, విష్ణు, అశోక్, వేణు, యువజన నాయకులు దాసరి రాము, కనుకుల శ్రీనివాస్, కుమారస్వామి మరియు మహిళా సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ స్వామికి గద సమర్పించిన

## మాజీ సర్పంచ్ - అమెరిశెట్టి వీరేందర్



**తరిగొప్పుల, జనవరి 17 (ప్రజాజ్యోతి):** అక్కరాజుపల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ హనుమాన్ దేవాలయంలో శనివారం రోజు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అమెరిశెట్టి వీరేందర్ కుటుంబ సమేతంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు తెరల రామనాథం శాస్త్రోక్తంగా నిర్వహించగా, ఈ సందర్భంగా స్వామివారికి గదను భక్తిపూర్వకంగా బహుకరించారు.ఈ సందర్భంగా అమెరిశెట్టి వీరేందర్ మాట్లాడుతూ, మన అక్కరాజుపల్లి గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన హనుమాన్ దేవాలయం భక్తులకు అపారమైన నమ్మకం, ధైర్యం, శక్తిని అందిస్తోందన్నారు. ఆంజనేయ స్వామి భక్తి, త్యాగం, సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్వామి చేతిలోని గద శక్తి, ధర్మం, ధైర్యానికి సంకేతమని, ఆ గదను స్వామివారికి బహుకరించడం ద్వారా తమ కుటుంబంతో పాటు గ్రామ ప్రజలందరిపై స్వామి కృప నిలవాలని మనస్ఫూర్తిగా ప్రార్థించామని తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ, హనుమాన్ స్వామి ఆశీస్సులతో అక్కరాజుపల్లి గ్రామం ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఐక్యతతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు. యువత ధర్మ మార్గంలో నడిచి, కష్టపడే స్వభావాన్ని అలవర్చుకొని సమాజానికి మంచి దిశ చూపాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి భద్రతలు, పరస్పర సహకారం మరింత బలపడాలని, ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ ప్రత్యేక పూజలు, గద బహుకరణ కార్యక్రమంతో గ్రామంలో భక్తి భావం మరింత పెంపొందగా, దేవాలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక శోభతో వెలుగొందింది. స్వామి కృపతో అక్కరాజుపల్లి గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేస్తాం

### మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వర్ధన్నపేట, జనవరి 17, ప్రజా జ్యోతి :**
మున్సిపల్ ఎన్నికలు జరుగు వేళ వర్ధన్నపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని భారతీయ నాటక కళ సమితి హాల్ లో శనివారం ఉదయం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ,వర్ధన్నపేట మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పోలీస్ స్టేషన్ స్థలం అనుకోని ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన భూమిలో కాకుండా ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కే అర్ నాగరాజు అధికారం ఉందని వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కాకుండా వేరే చోటికి దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నాడు. వర్ధన్నపేట నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉందంటే దానికి కారణం కేసీఆర్ గారు.వర్ధన్నపేట గ్రామాన్ని మున్సిపాలిటీ చేసి అభివృద్ధి చేసిన మహానీయుడు కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కాలంలో ప్రజలకు చేసింది ఏమీ చేసింది లేదు. ప్రజలు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కి బుద్ధి చెప్తాము అని బహిర్గతంగానే చర్చించుకుంటున్నారు. ఈ మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులకు 12 బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది. దానికి నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి మున్సిపాలిటీ పై బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం 100 మంది కాంగ్రెస్ పార్టీకి, టిడిపి కి చెందిన నాయకులకు గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి పేర్లు మాజీ వార్డు సభ్యులు ఆత్మకూరి వెంకటేశ్వర్లు, బొంత రంగనాథ్ కాంగ్రెస్ సినియర్ నాయకులు, టిడిపి జిల్లా యూత్ కార్యదర్శి తుమ్మల విజయ్ కుమార్, తోట రవి కుమార్, బొంత సుధాకర్, అలకుంట్ల అనురాజ్, బొంత ప్రవీణ్, పిన్నింటి వెంకటేశ్వర్ రావు, బండారి రమేష్, సుర భాస్కర్, బండారి సాయి, బొంత లక్ష్మణ్, నాయి బ్రహ్మణ సంఘం అధ్యక్షులు జంజరాపు శ్రీనివాస్, కేదారి, భూక్య గోపాల్ తదితరులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తుల్ల కుమార్, టౌన్ అధ్యక్షుడు మధుసుదన్, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపీపీ అప్పారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక కావడం గర్వకారణం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :**
జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు జాతీయ, దక్షిణ భారత స్థాయి సైన్స్ ఫెయిర్‌లకు ఎంపిక కావడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్ లు హర్షం వ్యక్తం చేశారు. కేజీబీవీ జనగామకు చెందిన జి. అక్షిత ఇన్స్పైర్ విభాగంలో అదృష్టబుల్ బైక్ సైడ్ స్టాండ్ కాన్సెప్ట్‌తో జాతీయ స్థాయికి ఎంపిక కాగా, జాతీయ బాలల సైన్స్ ఫెయిర్ విభాగంలో శ్రీనివాస చారి టీఎల్ఎం , కె. మయూరి మ్యాన్ మేడ్ ఓజోన్ లేయర్ ప్రాజెక్టులతో అరబిందో హై స్కూల్ తరపున సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే సదర్న్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లోనూ ప్రతిభను చాటాలని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.

# ములుగు మున్సిపాలిటీ ఎన్నికలకు బిఎస్పీ సిద్ధం

### - జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్



**ములుగు జనవరి 17 (ప్రజాజ్యోతి):**
ములుగు మున్సిపాలిటీకి సంబంధించి 20 వార్డుల రిజర్వేషన్లు ఖరారు కాగా మున్సిపల్ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ)పోటీలో ఉంటుందనిబిఎస్పీ ములుగు జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ 20 వార్డులల్లో పోటీలో ఉంటూనే తప్పకుండా గెలుపుదిశగా ప్రచారం చేస్తామని అన్నారు. ములుగు ప్రజలు కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి పార్టీల మీద విశ్వసం కోల్పాయరని ప్రత్యమ్నాయంగా బిఎస్పీ పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా ములుగులో మొదటిసారిగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ అగ్ర వర్ణ పేదలు ప్రజాసంఘాల నాయకులు బిఎస్పీ ఏనుగు గుర్తుపై పోటీచేసేందుకు మమ్మలి సంప్రదించడం జరుగుతుందని ముఖేష్ అన్నారు. మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో 30 స్థానాలలో బీఎస్పీ గెలుపొందిందని,అదేవిధంగా గత నెలలో జరిగిన తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ 4 సర్పంచులు,9 ఉప సర్పంచులు,122 వార్డ్ మెంబర్లు గెలిచారని అన్నారు. ములుగు మున్సిపల్ ఎలక్షన్ లో బిఎస్పీ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కలువల నరేష్, అసెంబ్లీ అధ్యక్షుడు కోగిల అజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి కాకి వేణు,సీనియర్ నాయకులు మైస సతీష్, జన్ను శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ కలెక్టరేట్ జనవరి 17(ప్రజా జ్యోతి):**
జిల్లా లోని వర్ధన్నపేట నర్సంపేట మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డు రిజర్వేషన్ల ప్రక్రియను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మున్సిపల్ ఎన్నికల వార్డులకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్లను కేటాయించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ (12 వార్డులు) ఎస్టీ : 2, 7, 8 (3)ఎస్సీ : 1, 12 (2) బీసీ : 11 (1)జనరల్ : 3, 4, 5, 6, 9, 10(6) 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం 2, 4, 5, 9, 10, 12(6) వార్డులు మహిళలకు కేటాయించ బడినట్లు తెలిపారు.
నర్సంపేట మున్సిపాలిటీ (30 వార్డులు) ఎస్టీ (3) : 12, 13, 16 ఎస్సీ (4) : 5, 22, 23, 30 బీసీ (8) : 3, 8, 19, 24, 25, 27, 28, 29 జనరల్ (15) : 1, 2, 4, 6, 7, 9, 10, 11, 14, 15, 17, 18, 20, 21, 26, 50 శాతం మహిళా రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిలో 12, 5, 23, 8, 25, 27, 28, 1, 2, 9, 11, 14, 18, 20, 26 (15) వార్డులను మహిళలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రిజర్వేషన్ల ప్రక్రియను ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, వీడియో గ్రాఫీ మధ్య లాటరీ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సూర్య పేట లో భారీ చేరికలు.

# సర్పంచ్ తో సహా పలు వార్డు సభ్యులు చేరిక

**చెన్నారావుపేట జనవరి 17 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం సూర్య పేట తండా నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగాయి..స్థానిక సర్పంచ్ పీరి తో సహా పలు వార్డు సభ్యులు కాంగ్రెస్ లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో చేరారు..కాంగ్రెస్ లో చేరిన వారిలో వార్డు సభ్యులు రమేష్ మానస బుజ్జి కవిత ఉప సర్పంచ్ లక్ష్మణ్ వెంకటేష్ చందు శ్రీను శివ సుధాకర్ దేవ్ సింగ్ సుధాకర్ బాలాజీ లు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు...ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ సర్పంచ్ ధార రంజిత్ మాజీ సర్పంచ్ కిషన్ నాయక్ ఉప సర్పంచ్ మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు బండి హరీష్ మార్కెట్ డైరెక్టర్ చీర అశోజ్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారంపై పోలీసుల డేగ కన్ను

**- కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన మంత్రి సీతక్క**

**- 450 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన నిఘా**

**- భద్రత విషయంలో ఎలాంటి రాజీ వద్దు**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా శాంతి భద్రతల ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మేడారంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి,అక్కడి నుండి కొనసాగుతున్న భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.జాతరప్రాంతం అంతటా సుమారు 450 సీసీ కెమెరాల ద్వారా పోలీసులు కట్టుదిట్టమైన నిఘా కొనసాగి హస్తున్నట్లు అధికారులు మంత్రి సీతక్కకువివరించారు. కమాండ్‌కంట్రోల్ సెంటర్‌లోని భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై జాతర ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమాలు,భక్తుల రాక పోకలు,జనసాంద్రత పరిస్థితులను మంత్రి సీతక్క ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులు ఎలా స్పందిస్తారు..ముందస్తు చర్యలు,సన్నాహాలు ఏమిటి అన్న అంశాలను పోలీస్ అధికారులు మంత్రికి వివరించారు.భద్రతవిషయంలో ఎక్కడా రాజీపడకూడదని ప్రతి చిన్న అంశాన్ని అప్రమత్తతతో పర్యవేక్షించాలని మంత్రి సీతక్క పోలీస్ అధికారులకు స్పష్టంగా ఆదేశించారు. భక్తులు నిర్భయంగా ప్రశాంతంగా జాతరలో పాల్గొనేలా భద్రతా ఏర్పాట్లు ఉండాలని,పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్,ఐటి డిఎ పిఓ చిత్రమిశ్రా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్ వారికి అవగాహన

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా శనివారం రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గల పలు పొల్యూషన్ టెస్టింగ్ సెంటర్స్ వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ రవాణా శాఖ అధికారులు మాట్లాడుతూ బిఎస్ 4 వెహికల్స్ ప్రతి ఆరు నెలలకు ఒకసారి, బిఎస్ 6 వెహికల్స్ ప్రతి సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ శ్వేత, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# పంకెన లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం

**– రోడ్డు భద్రత నియమాల పై రాత పరీక్ష నిర్వహించిన- ఎస్ఐ పలిమేల**

**-సైబర్ క్రైమ్ పై గ్రామస్థులకు అవగాహన కల్పించిన - ఎస్ఐ**



**పలిమెల జనవరి 17 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పంకెన గ్రామంలో ఎస్ఐ రమేష్ ఆధ్వర్యం లో అరైవ్ అలైవ్ కార్యక్రమం బాగంగా రోడ్డు భద్రత నియమాల పై పంకెన గ్రామంలోని రాత పరీక్ష ను శనివారం రోజున నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ కార్యక్రమం లో బాగంగా మండల ఎస్ఐ రమేష్ పంకెన గ్రామం ను సందర్శించి రోడ్డు భద్రత నియమాల పై గ్రామంలోని యువతకు కేజీబీవీ లో రాత పరీక్ష నిర్వహించిన అనంతరం ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డుపై వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నిర్ణీత వేగం మించి వాహనాలు నడపరాదని, సీటు బెల్ట్ ధరించాలని, జీబ్రా క్రాసింగ్ దగ్గరే రోడ్డు దాటాలని, ట్రాఫిక్ నియమాలపై యువతకు అవగాహన కల్పించిన అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ యువత తొందరగా నిర్ణీత స్థలానికి చేరాలనే ఆలోచనతో అతివేగంగా వెళుతున్నారని నిర్ణీత సమయాని కంటే ముందే బయలుదేరి నిర్ణీత వేగంతో ప్రయాణించాలని, ద్విచక్ర వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. అనంతరం ఎస్ఐ యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి ఏదైనా సైబర్ నేరానికి గురైతే గంట లోపు 1930 కి సమాచారం ఇవ్వాలని, ఆన్లైన్లో వచ్చే అనవసర లింకులను ఓపెన్ చేయొద్దని, ఓటీపీ ల సమాచారం ఇతరులతో పంచుకోవద్దని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని పోలీసులు గ్రామ యువకులతో, వాహన దారులతో కలసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉప సర్పంచ్ మేకల రాజక్క, వార్డు సభ్యులు, కేజివిబి స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరి, కార్యదర్శి శ్రీధర్ మరియు గ్రామ యువత పాల్గొన్నారు.

# సిఎం పర్యటన సందర్భంగా మేడారం వచ్చు భక్తులకు ట్రాఫిక్ ఆంక్షలు

**- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి)::** మేడారం సిఎం పర్యటన సందర్భంగా శనివారం ఆదివారం మేడారం వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ తెలిపారు.వరంగల్ నుండి వచ్చే వారు ములుగు పస్రా నార్లాపూర్ మీదుగా మాత్రమే మేడారం చేరుకోవాలి. తాడ్వాయి మీదుగా ప్రవేశం లేదు.తిరుగు ప్రయాణం బయ్యక్కపేట భూపాలపల్లి పరకాల గూడెప్పాడ్ మీదుగా వరంగల్ చేరుకోవాలి.ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేపటి ముఖ్యమంత్రి మేడారం పర్యటన నేపథ్యంలో ఆదివారం భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణ చర్యలు అమలుచేస్తున్నట్లు తెలిపారు భక్తులకు ఇబ్బంది కలగ కూడదనే ఉద్దేశంతో ఒకే ప్రవేశమార్గం అనగా పస్రా నుండి ప్రాజెక్ట్ నగర్,నార్లా పూర్ మీదుగా మాత్రమే మేడారం చేరుకోవాలి.తిరుగుప్రయాణంబయ్యక్కపేటభూపాలపల్లి,పరకాల, గూడెప్పాడ్ మీదుగామాత్రమే వెళ్లాలని ప్రజలకు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్ని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని,ప్రజలు పోలీసుల సూచనలను పాటిస్తూ,ట్రాఫిక్ నియమాలు అనుసరించి ప్రశాంతమైన దర్శనంచేసుకొని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని,భక్తులు పోలీసులకు సహకరించాలని కోరారు.నేటి సీఎం పర్యటన సందర్భంగా పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా డ్రోన్ ఎగరవేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ హెచ్చరించారు.

# ప్రణాళిక బద్ధంగా పనులను పూర్తి చేసుకుందాం

**గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**

**కొడకండ్ల, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** గ్రామంలో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలక వర్గ సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా మరమత్తులు, డ్రైనేజీ, వీధి దీపాలు, స్పెషల్ డ్రైవ్ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను ఘనంగా




నిర్వహించాలని, బస్టాండ్ మరమత్తులు , పలు ఇతర పనులను ప్రాధాన్యత పరంగా పూర్తి చేయాలని అన్నారు. సమావేశంలో ఉపసర్పంచ్ ఎండి. షన్ను, కార్యదర్శి మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీరో బిల్లు అవకాశం వినియోగించుకోండి

**--ఏఈ ప్రశాంత్ రెడ్డి**

**మహాముత్తారం,జనవరి 17. ప్రజాజ్యోతిః** ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా శనివారం స్తంభంపల్లి పీపీలో విద్యుత్ అధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో రైతులు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.జీరో బిల్లులు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం వుందని




సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ ప్రశాంత్ రెడ్డి,ఏఎల్ఎం రమేష్ సిబ్బంది రాజయ్య రత్నాకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ సినిమా ప్రజాధరణ పొందాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు -ఎమ్మెల్యే చేతుల మీదుగా ట్రైలర్ విడుదల**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17:**
సమ్మక్క సారలమ్మ దివ్య చరిత్ర సినిమాను ఆదరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి లో సినిమా ట్రైలర్ ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విడుదల చేశారు. స్థానిక సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ కథ మాటలు పాటలు రచించారు హైదరాబాద్ కు చెందిన రాఘవేంద్రక్రియేషన్స్ పతకంపై నిర్మాతలు జాబిల్లి శివ నాగేశ్వరరావు జాబిల్లి నాగమణి విజయ్ కుమార్ లు ఇవి సంతోష్ కుమార్ స్క్రీన్ ప్లే దర్శకత్వంలో సమ్మక్క సారలమ్మ చరిత్ర చిత్రాన్ని నిర్మించారు సమ్మక్కగా హేమ చేలూరి పగిడిద్ద రాజుగా జాకీ ప్రతాపరుద్రుడిగా పృథ్వి శిలధరాజుగా శివరంజని ఫేమ్ కీర్తిశేషులు హరి ప్రసాద్ తదితరులు నటించారు సీనియర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ను నిర్మాత దర్శకులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. నిర్మాత దర్శకుడు జాబిల్లి శివ నాగేశ్వరరావు సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ కమర్షియల్ చిత్రాలు తీస్తే లాభాలతో కూడిన డబ్బు వస్తుందని కాని వనదేవతలు సమ్మక్క సారలమ్మ చరిత్ర ను సినిమా రూపంలో ప్రజలకు అందించి ప్రజల్లో దేవతలపై మరింత భక్తి భావం పెంపొందేలా ఈ చిత్రం తీశామని అన్నారు రేవంత్ సర్కార్ తమ చిత్రాన్ని ప్రజలకు గ్రామస్థాయి నుంచి చూపించాలని విజ్ఞప్తి చేశారు ఈ సినిమా ను ప్రభుత్వం దృష్టికి తెచ్చి సాయం చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు కు విజ్ఞప్తి చేశారు.

# పేదలు, నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17:**
భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పేదలు, నిరుపేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఉదయం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి గణపురం మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 77 మంది లబ్ధిదారులకు రూ.22,59,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే జీఎస్సార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడుతూ పేదలు, నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల కష్టాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని, భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పంకెన గ్రామంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**- క్రీడా పోటీల కు ఘనంగా ఏర్పాటు చేసిన - పంకెన సర్పంచ్**

**-క్రీడా పోటీల టాస్ వేసిన - ఎస్ఐ పలిమెల**





**పలిమెల జనవరి 17 (ప్రజా జ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామ పంచాయతీ పరిధిలో సీఎం కప్ కార్యక్రమం లో బాగంగా గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం క్రీడా ప్రాంగణం లో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడలను పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం క్రీడా ప్రాంగణం లో ఘనంగా ఏర్పాట్లు నిర్వహించి వార్డు మెంబర్లతో కలిసి పోటీ జట్టుల క్రీడాకారులను పరిచయం చేసుకొని ముఖ్య అతిథిగా మండల ఎస్ఐ రమేష్ ఆహ్వానించి వారితో క్రీడా ప్రాంగణం లో టాస్ వేసి సర్పంచ్ పాగె వైకుంఠం కబడ్డీ, వాలీబాల్ క్రీడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాగా రాణించే ఆటగాళ్లు రాష్ట్రస్థాయి వరకు వెళ్లే అవకాశం ఈ సీఎం కప్పు పోటీల్లో కలదని కావున ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాల్లో పాల్గొనాలని వారు ఊరికి, మండలానికి మంచి పేరు తెచ్చేలా రాణించాలని కోరారు. పంకెన సర్పంచ్ పాగె వైకుంఠం మాట్లాడుతూ క్రీడలు ఆటగాళ్ల శరీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని కావున ప్రతి ఒక్కరు ఏదో ఒక ఆటలో ప్రావీణ్యం పొందాలని, క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ పాగె సంతోష్, ఎండీ దస్తగిరి, ఎర్ని క్రిష్ణ, బొచ్చు తిరుపతి, ఎర్ని కాంతక్క, పీటీ కల్లూరి. శేఖర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బస్సు సర్వీసును పునరుద్ధరించండి

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**పరకాల డిపో మేనేజర్ కు విజ్ఞప్తి**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 17 :**
గతంలో పరకాల డిపో ఆధ్వర్యంలో నడిపిన హైదరాబాద్ బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం మేడారం మహా జాతర సందర్భంగా గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న తాత్కాలిక డిపో ఏర్పాట్లను పరకాల డిపో మేనేజర్ రాంప్రసాద్ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాధిక శ్రీనివాసులు పలు సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మండల కేంద్రం నుండి ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసు లేదని గతంలో పరకాల డిపో బస్సు రాత్రి 9 గంటల అనంతరం హన్మకొండ నుండి బయలుదేరి పరకాల మీదుగా గణపురం నైట్ హాల్ట్ చేసేదని తెల్లవారుజామున 5 గంటలకు గణపురం నుండి హైదరాబాదు వెళ్లేదని ఆ బస్సు సర్వీసు రద్దు కావడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచ్ దంపతులు డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మేనేజర్ స్పందిస్తూ ఈ విషయం తమ దృష్టిలో ఉందని త్వరలో బస్సు సర్వీసును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. మేడారం సందర్భంగా సంత ఆవరణలో ఏర్పాటు చేసే తాత్కాలిక డిపో కోసం అన్ని సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ కు డిఎం విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దంపతులను ఆర్టీసీ డిఎం ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి ఆర్ మాణిక్యం మేడారం ఇంచార్జ్ బి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మండలం ప్రజలకు ఎస్సై సూచనలు




**ఖానాపూర్/జనవరి: 15(ప్రజా జ్యోతి):** ఉదయం వేళ పొగ మంచు కురుస్తున్న నేపథ్యంలో వాహన దారులకు ప్రమాదాల నివారణకు ఖానాపూర్ ఎస్సై రఘుపతి పలు సూచన చేశారు. పొగ మంచు కారణంగా ఎదురుగా వాహనాలు కనిపించకపోవడం కారణంగా తక్కువ వేగంతో వెళ్ళాలన్నారు. ఇతర వాహనాల నుంచి దూరంగా ప్రయాణించాలన్నారు. ఫాగ్ లైట్లు ఉపయోగిస్తూ, హెడ్లైట్లు తక్కువ బీమ్ లో ఉంచాలని, ఈ సమయంలో రహదారిపై వాహనాన్ని పార్కింగ్ చేయకూడదని సూచించారు.

# నమస్తే తెలంగాణ విలేకరి శ్రీనివాస్ కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**కొడకండ్ల, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల నమస్తే తెలంగాణ విలేకరి దండెంపెల్లి శ్రీనివాస్ నానమ్మ దండెంపల్లి లక్ష్మి ఇటీవలే మరణించగా శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నర్సింగాపురం గ్రామంలోని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి నానమ్మ లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# దివిటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు



**వర్ధన్నపేట జనవరి 17, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, దివిటిపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారని వచ్చిన ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ కమిటీ మరియు ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి, నూతన కమిటీలను ఏర్పాటు చేసినట్లు వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎ.సత్యనారాయణ తెలిపారు.కమిటీ అధ్యక్షుడిగా కరకా నర్సింహారెడ్డి,ఉపాధ్యక్షుడుబొమ్మిశెట్టిసోమయ్య,ప్రధానకార్యదర్శి, కందిక వెంకటస్వామి, కందిక సారయ్య,సలహదారులుగా మోహన్ రెడ్డి, రాజు,కలింగం ఆవుల అనిల్,నూతన ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా కూనూర్ జగన్,బుంగ రాజేందర్,జోగు స్వప్న,కూనూర్ మౌనిక,న్యాయం రాజిరెడ్డి లను ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,సీనియర్ నాయకులు పోశాల వెంకన్న,కాంగ్రెస్ నాయకులు మరుపట్ల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారాలమ్మ జాతర మేడారంఉత్సవ కమిటీలో పగిడిద్దా రాజు వారసురాలు



**ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి :** తెలంగాణ హిందూ ధార్మిక చట్టం ప్రకారం ధర్మ కర్త గా నియమించడం జరిగింది. మైపతి రచన ని. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షణలో ప్రభుత్వ కృషితో మేడారం అభివృద్ధి చెందుతుంది. తను నీ ధర్మకర్త మండలి లో సభ్యురాలిగా ఎన్నుకున్నందుకు మంత్రి సీతక్క కి, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని పాలొబోయిన ఆడబిడ్డ మైపతి వారీ కోడలు రచన అన్నారు. పగిడిద్దరాజు వారసురాలిగా ఈ కమిటీలో తన సేవలను కొనసాగిస్తానని చెప్పారు. నీతి నియమ ధర్మాలను పరిరక్షించడంలో నా పాత్ర ఉంటుందని వెల్లడించారు. ఇప్పుడు జరగబోయే జాతరలో తమ యొక్క పనితీరును ప్రజాకాంక్ష నెరవేరే విధంగా ఉంటుందని తెలియజేశారు. ట్రస్ట్ అభివృద్ధిలో తన యొక్క పాత్ర అభివృద్ధికి అనుగుణంగా కొనసాగుతుందని వివరించారు. ఆదివాసి సంప్రదాయాలను పరిరక్షించడంలో తన యొక్క విశేషమైన కృషిని కొనసాగిస్తానని, కోయ సంప్రదాయాలను నియమ నిబంధనలను పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలబడడానికి ప్రయత్నిస్తానని వివరించారు. ఇలాంటి పదవి అలంకరించడానికి కృషిచేసిన శ్రేయోభిలాషులకి, పెద్దలకు, మరియు కుల సంఘాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మై పతి రచనను మేడారం జాతర డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు కుటుంబ సభ్యులు, ఆదివాసి సంఘ నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు. అవకాశం కల్పించిన మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపేరు భక్తులకు, పూజారులకు జాతర ఉత్సవాలు లో సమస్యలు వస్తె ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తాము అన్నారు ములుగు మార్కెట్ కమిటీ చైర్మెన్ రేగ కల్యాణి మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ అరెశీ లచ్చు పటేల్, బొల్లి దేవేందర్ తో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు తో పాటు కార్యకర్తలు ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో హాజరుకావడం జరిగింది తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 19 తేదిన శ్రీ సమ్మక్క సారలమ్మ గుడి ప్రారంభం చేయడం కార్యక్రమం లో పాల్గొనడం జరుగుతుంది కనుక ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ప్రారంభోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలి అని కోరారు.

# వర్ధన్నపేటలో బిజెపి బూత్ కమిటీల ఏర్పాటు




**వర్ధన్నపేట జనవరి 17, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట పట్టణంలోని 212వ బూతులో బిజెపి పార్టీ బూత్ నిర్మాణ్ అభియాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ నిర్మాణ్ అభియాన్ మండల కన్వీనర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, శక్తి కేంద్ర ఇంచార్జి గూగులోతు వినోద్, ఎస్టి మోర్చా జిల్లా నాయకులు తేజా నాయక్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బూత్ కమిటీ పదవులను ఈ విధంగా ప్రకటించారు:బూత్ అధ్యక్షులు భూక్య సుమన్,కార్యదర్శి భూక్య రమేష్,బిఎల్ఎ-2 భూక్య నితిన్,వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ భూక్య సాగర్,యువ ప్రముఖ్ భూక్య అఖిల్,మనకి బాత్ ప్రముఖ్ ఆంగోత్ సుమన్,ఆరు కార్యక్రమాల ప్రముఖ్ గూగులోతు సురేష్,మహిళా ప్రముఖ్ గూగులోతు సునీత,సామాజిక వర్గ ప్రముఖ్ గూగులోతు సంతోష్,కమిటీ సభ్యులు: బానోతు బద్దు, భూక్య ప్రవీణ్, భూక్య సురేష్, బొక్క శ్రీను.కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ పట్టణ కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 17 (ప్రజాజ్యోతి) :** జనగామ పట్టణ స్థానిక కుమ్మరి సంఘం నూతన కమిటీని శనివారం సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాడూరు కేశవులు, అధ్యక్షులుగా నిడిగొండ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పాల బిందల రమేష్, కోశాధికారిగా కొర్నపాక సత్య కుమార్, ఉపాధ్యక్షులుగా నిడిగొండ విజయకుమార్ సహాయ కార్యదర్శిగా పాల బిందల రాజు, గౌరవ సలహాదారులుగా నిడిగొండ రాములు, నిడిగొండముత్యాలు, ఇతర కార్యవర్గం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులను సభ్యులందరూ అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇవ్వడం జరిగింది.

# క్రీడలతోనే స్నేహభావం పెంపొందుతుంది

**యువత సన్మార్గంలో నడవాలి**

**డాక్టర్ బానోతు సారంగపాణి**

**ఉత్సాహంగా సాగిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్**




**నల్లబెల్లి, జనవరి 17 ( ప్రజా జ్యోతి ):** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇవ్వడమే కాకుండా గ్రామాల మధ్య, క్రీడాకారుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నల్లబెల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నల్లబెల్లి. దుగ్గొండి మండల స్థాయి షటిల్ (డబుల్స్) టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.?నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ఆధ్వర్యంలో ‘పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్జ ఈ క్రీడలను నిర్వహించింది. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ.యువత వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో నడవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇలాంటి టోర్నీలు చక్కని వేదికలని ఆయన పేర్కొన్నారు.పోటాపోటీగా సాగిన ఈ టోర్నమెంట్‌లో క్రీడాకారులు అత్యంత ప్రతిభను కనబరిచారు.?ప్రథమ బహుమతి పండగ తరుణ్, కొత్త గట్టు గణేష్ ద్వయం కైవసం చేసుకుంది.ద్వితీయ బహుమతి సామల రాజు, పులి ఉదయ్ జంట దక్కించుకుంది.ఈ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం యాదవ్, మాజీ సొసైటీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అలాగే పీవీ సింధు బ్యాడ్మింటన్ క్లబ్ అధ్యక్షుడు బోడిగే వంశీ, బొమ్మకంటి అనిల్, చింతకింది కుమారస్వామి, బత్తిని మల్లయ్య క్లబ్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

**ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి:** మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ . డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్కమేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా ఇర్ప సుకన్య సునీల్ దొర సభ్యులతో ప్రమాణ స్వీకారం ఈఓ వీరస్వామి చేయించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా మహిళను నియమించడం కమిటీ సభ్యులను పూర్తిగా మహిళలకు కేటాయించడం చాలా మంచిదని ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని మేడారం మహా జాతరకు రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని అమ్మవార్ల ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారుద.ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ..

## మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్

**ఎల్కతుర్తి జనవరి 17 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా పోరాడే ప్రజా జ్యోతి దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఎల్కతుర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రజాస్వామ్య విలువలు పతనమైపోతున్న ఈ సమయంలో పత్రిక విలువలను కాపాడే విధంగా అన్యాయాన్ని ప్రశ్నించే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా ప్రజా జ్యోతి దినపత్రిక నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్, సూపర్డెంట్ కె. శ్రీనివాస్ గౌడ్, టైపిస్ట్ ఆర్. రజిని,ఓఎస్. వెంకటేష్, ఓ ఎస్. వెంకటేష్ కుమార్, ఓ ఎస్.సుమన్,ఈసీ. శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, సబర్డేంట్ కుమారస్వామి ఆఫీస్ సిబ్బంది, మరియు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరి




రాజన్న, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు సుద్దాల జయప్రసాద్, ఆర్టీసీ డ్రైవర్ గూడెల్లి రాములు, జడ్సన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల క్షేత్ర పర్యటన



**ఏటూర్ నాగారం జనవరి 17 ప్రజా జ్యోతి :** ఏటూరు నాగారం మండల కేంద్రంలోని "ఎంపీపీ ఎస్ ఏటూరు నాగారం" విద్యార్థులు ఉపాధ్యాయులు క్షేత్ర పర్యటనకు వెళ్లడం జరిగింది . ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలైన పోస్ట్ ఆఫీస్ ,బ్యాంకు, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ ,గ్రామపంచాయతీ, పోలీస్ స్టేషన్, సామాజిక వైద్యశాల, బ్లడ్ బ్యాంకు , మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్, మానవ వనరుల కేంద్రం ఏటూర్ నాగారం మొదలైన కార్యాలయాలను సందర్శించి అధికారులతో వివిధ అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు-పాల ఉప్పస్వామి మరియు ఉపాధ్యాయులు హేమలత ,స్వప్న ,వంశీ ,సౌజన్య లు పాల్గొన్నారు

# తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు కృష్ణదేవరాయలు

**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతిః** దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ తెలుగు భాష, జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన విజయనగర సామ్రాజ్య వీరుడు ,అఖండ భారత మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు 555వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శ్రీకృష్ణదేవరాయలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగాప్రధానోపాధ్యాయుడువిక్కుర్తి. లక్ష్మీనారాయణమాట్లాడుతూ"శ్రీకృష్ణదేవరాయలుపాలనలోవిజయనగరసామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకున్నదని, కృష్ణరాయలను తెలుగుమరియు కన్నడ ప్రజలు భారతదేశాన్ని పాలించిన గొప్ప చక్రవర్తులలోఒకడిగాఅభిమానిస్తారని,సాహిత్యమునఈయనఆంధ్రభోజుడుగామరియుకన్నడరాజ్యరమారమణగాకీర్తించబడినాడని ఈయ పాలనను గురించిన సమాచారంపోర్చుగీసుసందర్శకులు డొమింగో పేస్, న్యూనిజ్ రచనలవలనతెలియజేయుచున్నదని, శ్రీకృష్ణదేవరాయలు సింహాసనం అధిష్టించడానికి ప్రధానమంత్రి తిమ్మరుసు చాలా దోహదపడినాడని, కృష్ణరాయలు తిమ్మరుసును పితృసమానునిగాభావించి,అప్పాజీ'అనిపిలిచేవాడని,రాయలుఅతనిఇరవైసంవత్సరాల వయసులో 1509 ఫిబ్రవరి 4న విజయనగర సింహాసనాన్ని అధిష్టించాడని, రాయలు పట్టాభిషేకానికి అడ్డు రానున్న అచ్యుత రాయలనూ, వీర నరసింహ రాయలనూ, వారి అనుచరులనూ తిమ్మరుసు సుదూరంలో ఉన్న దుర్గములలో బంధించాడని, రాయలు విజయనగరాధీశు లందరిలోకి చాలా గొప్పవాడని, గొప్ప రాజనీతిజ్ఞుడు, సైనికాధికారి, భుజబల సంపన్నుడు, ఆర్థికవేత్త, మత సహనము కలవాడు, వ్యూహ నిపుణుడు, పట్టిన పట్టు విడవనివాడు, కవి పోషకుడు, రాజ్య నిర్మాత మొదలగు సుగుణాలు కలవాడని, రాయలు దక్షిణ భారతదేశం మొత్తం ను ఆక్రమించాడని, రాయలు 1529 అక్టోబర్ 17న మరణించినట్టు 2021 ఫిబ్రవరిలో కర్ణాటకలోని తుముకూరు వద్ద బయల్పడిన శాసనం ద్వారా తెలుస్తుందని, శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా కవి పండితుడు కూడా కావడంతో అతనికి సాహితీ సమరాంగణ సార్వభౌముడు అనే బిరుదు ఉందని, రాయలు స్వయంగా సంస్కృతంలో జాంబవతీ కళ్యాణము, మదాలసా చరితము,సత్య వధూప్రీణనము, సకల కథాసార సంగ్రహము, జ్ఞాన




చింతామణి, రస మంజరి తదితర గ్రంథములు, తెలుగులో అముక్తమాల్యద లేక గోదాదేవి కథ అనే గ్రంథాన్ని రచించాడని,తెలగుదేల యన్న దేశంబు తెలుగేను వల్లభుండ తెలుగొకండ ఎల్ల నృపులు గొలువ ఎరుగనే బాసాడి దేశ భాషలందు తెలుగు లెస్స అన్న పలుకులు రాయలు రాసినవేనని, రాయలు ఆస్థానానికి భువన విజయం అనే పేరు ఉండేదని, భువన విజయంలో అల్లసాని పెద్దన, నంది తిమ్మన, ధూర్జటి, మాదయ్య గారి మల్లన్న (కందుకూరి రుద్రకవి), అయ్యలరాజు రామభద్రుడు, పింగళి సూరన, రామరాజభూషణుడు ( భట్టుమూర్తి), తెనాలి రామకృష్ణుడు అనే ఎనిమిది మంది కవులు అష్టదిగ్గజములుగా ప్రఖ్యాతి పొందారని, శ్రీకృష్ణదేవరాయలు తక్కిన విజయనగర రాజుల లాగే వైష్ణవుడు కానీ పరమత సహనశీలుడని, అనేక వైష్ణవ దేవాలయాలతో పాటు శివాలయాలను నిర్మించాడని, అంతేగాక ధూర్జటి, నంది తిమ్మన వంటి పరమ శైవులకు కూడా తన ఆస్థానంలో స్థానం కల్పించాడని, అనేక దానధర్మాలు చేశాడని, తిరుమల శ్రీనివాసులకు పరమ భక్తుడిగా సుమారుగా ఏడు పర్యాయములు ఆ దేవదేవుని దర్శించి అనేక దానధర్మాలు చేశాడని, రాయలు తన కుమారునికి తిరుమల దేవరాయలు అని, కుమార్తెకు తిరుమలాంబ అని పేర్లు పెట్టుకున్నాడని" పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**కరీంనగర్ టౌన్, జనవరి 17( ప్రజాజ్యోతి):** కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గంద్ర రఘునాథరావు శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఈ కార్యక్రమంలో పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు , బోనాల శ్రీకాంత్, గందే మహేష్, దిండిగాల మహేష్, ఎడ్ల అశోక్, వాల రమణారావు, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు సుంకిశాల సంపత్ రావు, జువ్వాడి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తి క్రాస్ రోడ్డు మురుగు నీటి కలువ తొలగింపు

**కోనరావుపేట:జనవరి.17(ప్రజాజ్యోతి):** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామ శివారు లోని కనగర్తి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న మురుగు నీటి కలువ కారణంగా ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా దుర్వాసనతో పాటు రహదారిపై మురుగునీరు నిల్వ ఉండడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను గుర్తించిన పల్లిమక్త గ్రామపంచాయతీ పాలకవర్గం మురుగు నీటి కాలువను తొలగించి పైప్ లైన్ వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేశారు స్థానికులు ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ఉప సర్పంచ్ వాసంపెల్లి శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజాబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు

**ధర్మారం,జనవరి17(ప్రజా జ్యోతి న్యూస్):** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రామయ్య పల్లె గ్రామంలో విద్యుత్ అధికారులు గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశంతో కలిసి ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలోని పలు వార్డుల్లో సమస్యలను పర్యవేక్షించి నూతన విద్యుత్ స్తంభాలు,లూజ్ వైర్లను గుర్తించారు.సమస్యలను పరిష్కరిస్తామని ఏఈ మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూత గడ్డ గట్టమ్మ,వార్డు సభ్యులు మూల బాలయ్య,ముక్కెర సుజాత రవి,ఏగుర్ర శ్రీకాంత్,మార్క గాయత్రి సత్తయ్య,అమరగాని ఐలయ్య లక్ష్మి,కొమ్మ మధుకర్ ఉయ్యాల శ్రీనివాస్, ఏఎల్ఎం గురువయ్య,హైమద్ పాషా, శ్రీనివాస్ గౌడ్,గ్రామపంచాయతీ సిబ్బంది,విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులుకు, సిబ్బంది, నెల నెల వేతనాలు చెల్లించాలి

**వేములవాడ, జనవరి, 17: ప్రజాజ్యోతిః** గ్రామ పంచాయతీలలో పనిచేయుచున్న సిబ్బంది, కార్మికులు కు ఇప్పటి వరకు 2నెలల వేతనాలు ఇవ్వలేదని, వెంటనే వాటిని చెల్లించాలని,ఏ. ఐ. టి.యు.సి జిల్లా కార్యదర్శి కడారి. రాములు వేములవాడ అర్బన్ ఏం. పి. డి. ఓ, విజ్ఞప్తి చేశారు. రెండు నెలలు వేతనాలు ఇవ్వకపోవడముతో, పంచాయతీ కార్మికులు, సిబ్బంది, పండుగ పూట పస్తులు ఉండవలిచి, వచ్చింది అని రాములు ఆవేదన వ్యక్తం చేశారు.